రాష్ట్రానికి సరిపడా యూరియా కేటాయించండి




PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 260 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- మంగళవారం 16 సెప్టెంబర్ 2025


# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

**చట్టంలోని కీలక ప్రొవిజన్ ను నిలిపివేస్తూ ఆదేశాలు**

**మొత్తంగా చట్టంపై స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు**

**వక్ఫ్ బోర్డులో ముస్లింలే మెజారిటీ సంఖ్యలో ఉండాలని వ్యాఖ్య**




**న్యూఢిల్లీ,హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** వక్ఫ్ (సవరణ) చట్టం-2025 పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ రోజు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టంలోని ముఖ్యమైన ప్రొవిజన్ ను నిలిపివేసింది. అయితే, మొత్తంగా చట్టంపై స్టే విధించాలంటూ పిటిషన్ దారులు చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. వక్ఫ్ చట్టానికి చేసిన సవరణలో భాగంగా 'కనీసం ఐదేళ్లు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుంది' మిగతా 2లో...

# భారత్‌కు అండగా రష్యా

## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..

భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం

భారత్‌కు అండగా నిలిచిన రష్యా

తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో

అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్




# టెండర్లు పిలవండి

## వీధి దీపాల నిర్వహణ - పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం

**సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన**

**ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు**

**అధికారులతో సమీక్షలో సింఎం రేవంత్ ఆదేశం**



**హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశం చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, మిగతా 2లో...




# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

**కృత్రిమ మేధపై కేంద్రం నిర్మల సీతారామన్**

**ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ**

**ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి**

**ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన**

**నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడు తోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా మిగతా 2లో...




# కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం

**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన**

**సింఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష**



**హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సింఎం, మంత్రి శ్రీధర్, సింఎం రేవంత్‌తో చర్చించారు

మిగతా2లో...

# సింఎం రేవంత్‌తో యూస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ

**హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ కలిసారు. తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.



# కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ అనాథ అయిపోయింది

## జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

**గొడవలు సహజం.. బజారున పడొద్దు: కేటీఆర్**

**విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న కేటీఆర్**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం**

**హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన**

**వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ**





**హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసి కట్టుగా పనిచేయాలి" అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రం గా ధ్వజమెత్తారు. వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్ని కల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం,

మిగతా 2లో...

# అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి

**అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు -అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం**



**హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐపిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీ-ని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు మిగతా2లో...

# సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలి

**(మొదటి పేజి తరువాయి)**
బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచిపెట్టేలా నియంత్రణ ఉండకూడదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబంధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు.అదే సమయంలో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగాలపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

## కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్
# అనాథ అయిపోయింది

**(మొదటి పేజి తరువాయి)**
వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# భారత్‌కు అండగా రష్యా

**న్యూఢిల్లీ,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది.ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు.అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది.

# వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇవ్వలేం

**(మొదటి పేజి తరువాయి)**
అనే ప్రొవిజన్ ను కేంద్రం ఈ చట్టంలో చేర్చింది.ఈ ప్రొవిజన్ పై సుప్రీం కోర్టు తాజాగా స్పందిస్తూ.. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసే వరకు దీనిని నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. కాగా, ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం–2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలైన విషయం తెలిసిందే.వక్ఫ్ సవరణ చట్టంలో కొన్ని సెక్షన్లకు కొంత రక్షణ అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్ సీఈవోగా ముస్లిం సభ్యుడే ఉండాలని, మొత్తం సభ్యులలో ముస్లిమేతరుల సంఖ్య ముగ్గురు లేదా నలుగురికి పరిమితం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది.

# కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహం

**(మొదటి పేజి తరువాయి)**ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ–సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు– స్పష్టంగా తేలినట్టు–తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు–దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# టెండర్లు పిలవండి

**(మొదటి పేజీ తరువాయి)**
సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు– అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి –టె–ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ– వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు–, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు–ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను




ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# రాష్ట్రానికి సరపడా యూరియా కేటాయించండి

## కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో



లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు–లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు–ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు.ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు– అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు.

# అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి

**(మొదటి పేజి తరువాయి)**
వెల్లడించారు.ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీ–ని కూడా పునరుద్ధరిస్తున్నట్లు– తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

## - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



**హుజూరాబాద్, సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

# ఫీజురియంబర్స్‌మెంట్లో కమిషన్ల కక్కుర్తి: కవిత

**హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**ఆడబిడ్డల చదువులను కాంగ్రెస్ కమిషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె ట్వీట్ చేశారు. 20 శాతం కమిషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాం డ్ చేస్తున్నారని... దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమిషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపో యాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# రైతుల భూములు పోకుండా అడ్డుకుంటాం

## ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పుపై హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వం రీజినల్ రింగ్‌రోడ్డు కోసం అలైన్‌మెంట్‌ను ఇష్టారీతిన మారుస్తోందని, రైతులు తమ భూములు కోల్పోకుండా నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ రైతులు హరీశ్‌రావును కలిశారు. ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అలైన్‌మెంట్ మార్చి పేద రైతుల పొట్ట కొట్టడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు భూములు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. సీఎం సొంత భూములకు మేలు కలిగేలా అలైన్‌మెంట్ మార్చడం దుర్మార్గం. రైతుల ఆవేదన సీఎం రేవంత్‌రెడ్డికి అర్థం కావడం లేదా? అలైన్‌మెంట్ మార్పుతో కేంద్రం ఆర్‌ఆర్‌ఆర్‌ను తిరస్కరించే పరిస్థితి ఉంది. సమస్యను పరిష్కరించే వరకు భారత రాష్ట్ర సమితి పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం

**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 178 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



మాట్లాడుతూ జిల్లా లోని హాస్టల్స్ ను జిల్లా అధికారులు తనిఖీ చేయాలని, పనికి నివేదిక ను అందజేయాలని సూచించారు. **మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో...** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి నిర్వహించనున్న రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు పోషణ మాసం కార్యక్రమం అమలు చేయడం గురించి వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోషణ మాసం కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భం గా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమా లలో రోజు వారిగా ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, జడ్పీ సీఈవో రవి, డీఈఓ వాసంతి, మెప్మా పీడీ జోనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

---

# బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి

**ఈ నెల 21న చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం**




**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయం తో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకు లు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు, వైద్య ఆరోగ్య శాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధు సూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లా లోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్ల లో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తు కు కేటాయించాలన్నారు. తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరగనున్న ఆలయాల వద్ద ప్రశాంతంగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టం, టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు.

---

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**







**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహా రాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుంద ని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్ల తో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డిఓలు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# వాక్యాధారమైన సమాజ నిర్మాణమే లక్ష్యం



**బోధనలో లేఖానుసారమైన ధర్మశాస్త్రము, ఆరాధన దినములు, పండుగలు జరగాలి**

**నేషనల్ బైబిల్ కాన్ఫరెన్స్ వ్యవస్థాపకులు ప్రొపెసర్ డాక్టర్ యస్. జాన్ రాజ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** పరిశుద్ధమైన బైబిల్ గ్రంథం ప్రకారం వాక్యాధారమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా నేషనల్ బైబిల్ కాన్ఫరెన్స్(యన్.బి.సి) టీమ్ పనిచేస్తుందని నేషనల్ బైబిల్ కాన్ఫరెన్స్ వ్యవస్థాపకులు, ప్రొపెసర్ డాక్టర్ యస్. జాన్ రాజ్ అన్నారు. ఖమ్మం జిల్లా, వైరా పట్టణం శాంతినగర్ లోని ‘యావె సమాజ ప్రార్థన మందిరం’లో సోమవారం ఖమ్మం జిల్లా యన్.బి.సి ఎగ్జిక్యూటివ్ లీడర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డాక్టర్ యస్. జాన్ రాజ్ మాట్లాడుతూ... వాక్యాధారమైన బోధలను ఈ సమాజానికి అందించి వారిని సర్వసత్యం వైపు నడిపించుటకొరకు సేవకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా బైబిల్ కు వ్యతిరేకంగా బైబిల్లో లేని పండుగలు, ఆరాధ దినములు చేయు బోధనలను ఖండించాలి, లేదా వారికి అవగాహన కల్పించాలన్నారు. వచ్చే 2026 సంవత్సరం నుండి భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో యన్.బి.సి ద్వారా అనేక కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. అనంతరం ఖమ్మం జిల్లా యన్.బి.సి ఎగ్జిక్యూటివ్ లీడర్స్ కమిటీని నియమించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా దేవుని సంఘం అధ్యక్షులు టి.వి రావు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ లీడర్(యన్.బి.సి) డాక్టర్ ఐజక్ ఇ.కుసుమ, నేషనల్ ఎగ్జిక్యూటివ్ లీడర్(యన్.బి.సి), యావె సమాజ సేవకులు, ఎల్డర్ పాలడుగు రత్నపాల్, తో పాటు ఖమ్మం జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ లీడర్స్ ను ఎన్నుకోవడం జరిగింది. అడ్వైజర్ కమిటీ మెంబర్ ఎల్డర్ టి.వి రావు, ఎల్డర్ టి. సత్యవాది, ఎల్డర్ యం. ఎలీషా, ఎల్డర్ జి. దయాకర్, ఎల్డర్ యం.స్టీఫెన్, ఎల్డర్ ఐ. ఇస్సాక్ రాజ్, ఎల్డర్ ఏ. ఆనందం, ఎల్డర్ ఆర్. కరుణాకర్, ఎల్డర్ కె. చిన్నబాబు, ఎల్డర్ టి. శ్యాంసన్ తదితరులు నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో దేవుని సంఘ పాస్టర్లు సువార్తికులు, సంఘస్తులు హాజరైనారు.

---

# యాంటీ డ్రగ్ అవేర్నెస్, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన







**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** ధర్మసాగర్ మండలానికి చెందిన ఉనికి చర్ల గ్రామం లో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హన్మకొండ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా మూడవ రోజు తేది 15. 09. 2025 న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఉదయం ఉనికి చర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామంలోకి యాంటీ డ్రగ్ అవేర్నెస్ ర్యాలీ ని నిర్వహించి మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం ప్రత్యేక ఉపన్యాసం లో భాగంగా ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, వరంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా ద్వారా పిల్లలను బాల కార్మికులుగా భిక్ష గాళ్లుగా తయారు చేస్తున్నారని, అమ్మాయిలను మాయ మాటలతో లేదా బలవంతం గా వ్యభిచారం, లైంగిక బానిసత్వం వంటి వాటికి గురి చేస్తున్నారని, దీనిని ఎదుర్కోవడానికి అనేక చట్టాలు, పోలీసులు, ప్రభుత్వ సంస్థలు, మరియు స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయ ని, ఆపదలో ఉన్నప్పుడు టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఈ కవిత, రామా రత్నమాల, డా. వి మమత, హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు, ఎస్ఐ యం. సుధాకర్, ఉమెన్ ఏఎస్ఐ యం. భాగ్యలక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ జి. రామారావు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# 17 న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** అజాం జాహి గ్రౌండ్స్ లో నిర్మిస్తున్న కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క ప్రదేశంలో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీ అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథి తో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పక్కాగా పర్య వేక్షించాలని అన్నారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారీ కేడింగ్, శానిటేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ఏర్పాట్ల గురించి సంబంధి త శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్.. వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా డా. రోహిత్ సాదు




**వరంగల్ జిల్లా, హనమకొండ:సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ (ఐఏపి) వారంగల్ జిల్లా (హనుమకొండ) కొత్త అధ్యక్షుడిగా డా. రోహిత్ సాదు ని తెలంగాణ రాష్ట్ర ఐఏపి అధ్యక్షుడు డా. పూర్ణచంద్రశేఖర్ అధికారికంగా ప్రకటించి, శాలువాతో సత్కరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా దక్షిణ జోన్ సి ఈ సి లీడర్ డా. అంజని కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు డా. పూర్ణచంద్రశేఖర్, ఐఏపి మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు డా. ఆకుల అజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. తరువాత కొత్త కమిటీ సభ్యులను పరిచయం చేసి శాలువాలతో సత్కరించారు. **నూతన కమిటీ సభ్యులు:** డా. రంధీర్ మడిశెట్టి, డా. సమ్రాట్, డా. రామకృష్ణ ఎం., డా. నాగేశ్ బాబు, డా. రాకేష్ మేకల,డా. గంప శ్రీనాథ్, డా. వెంకటేశ్వరరావు, డా. హరీష్, డా. వెంకన్న,డా. బండి ప్రవలిక, డా. ఎమ్మడి మౌనిక, డా. కిరణ్, డా. శేఖర్, డా. వంశీధర్, డా. ఉమాశంకర్,డా. బాసిత్, డా. నిఖిల, డా. మధు గౌడ్,డా. సాయికుమార్ కోత,డా. బాలకృష్ణ, డా. కళ్యాణ్,డా. ప్రీతీ, డా. షాజియా. డా. శ్రీనివాస్ చిలగాని ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ఫిజియోథెరపిస్టులు పాల్గొని కొత్త నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

**• పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**పరకాల,సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల నియోజకవర్గ పరిధిలోరైతులకు యూరియా సరఫరా చేసిన తీరు,సాగుకు సరిపడ యూరియా అందుతున్న తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం లో రైతు సాగుకు రైతులకు సరిపడా యూరియా అందేలా, రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నీ ఎమ్మెల్యే కోరారు.

# ఆపరేటర్‌ల వేతనాలు సకాలంలో చెల్లించాలి



**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** సూర్య పేట జిల్లా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సోమిరెడ్డి రెండు నెలల నుండి జీతాలు రాక ఇల్లు గడవ లేని పరిస్థితిలో తీవ్ర మనస్తాపం చెంది రైలు కింద పడి మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల యంపిడిఓ రవి, ఆపరేటర్లు కలసి కీ..శే..ఏలేటి సోమి రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యంపిడిఓ, ఆపరేటర్లు మాట్లాడుతూ నెల నెల జీతం రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పంచాయతీ ఆపరేటర్ ల వేతనాలు ఆపకుండా సకాలంలో అంద జేయాలని మృతి చెందిన సోమిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షుడు మోడెం తిరుపతి, ఆపరేటర్లు సంగీత, కిరణ్, ప్రణయ్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంగా అశోక్ నగర్ సైనిక్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

**- ప్రిన్సిపాల్ జి. సురేందర్**





**నర్సంపేట సెప్టెంబర్ 15(పీసీడబ్ల్యూ న్యూస్):** 2007లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబరు 15వ తేదీని అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజాస్వామ్య సూత్రాలను ప్రోత్సహించి మరియు సమర్థించే ఉద్దేశ్యంతో అన్ని సభ్య దేశాలను సముచిత పద్ధతిలో జరుపుకోవాలని పిలుపునిచ్చింది. ఈ స్ఫూర్తి తో అశోక్ నగర్ సైనిక్ కళాశాల విద్యార్థులు గ్రామప్రజలలో ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచుటకొరకు ప్రజాస్వామ్య నినాదాలతో గ్రామంలో ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీ లో కళాశాల ప్రిన్సిపాల్ జి. సురేందర్ , డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ మేడమ్ నలిగంటి అనూష డిగ్రీ అధ్యాపకులు డా. మైత్రి రాములు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర.

**రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం.**

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్.**




**పెద్దపల్లి సెప్టెంబర్ 15 (పిసి డబ్ల్యూన్యూస్):** ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర ఆగలేదని, దీంతో మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాలకుల గెలుపు కోసం పాటు పడితే ఏప్రిల్ 18 న ముఖ్యమంత్రి జీఓ ఇచ్చి అన్యాయం చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మాలలు వ్యతిరేకం కాదని, సామాజిక న్యాయం జరగటం లేదని విమర్శించారు. రోస్టర్ విధానం వల్ల శాతవాహన యూనివర్సిటీలో 33 గెస్ట్ లెక్చరర్ పోస్టులు భర్తీలో ఒక్కరికి కూడా పోస్ట్ రాలేదని గుర్తు చేశారు. రోస్టర్ విధానంతో పిల్లల భవిష్యత్తు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల 22 స్థానంలో మాలలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం రోస్టర్ విధానంపై చర్చించి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. మన హక్కుల కోసం ప్రజలకు వివరించి పోరాటంలో భాగస్వాములు చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నవంబర్ 26 ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ఉపాధ్యక్షులు ఆశాది పురుషోత్తం, నాయకులు ఎలుక దేవయ్య, జైభీమ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కట్టెకోల మధు, నాయకులు మాదాసి చందు, తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు ఎంతో ముఖ్యం:జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు...

**• గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి..**



**హుజురాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం, చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 250 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్ వైద్య నిపుణులు సహకారం అందించారు. ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, మానవ శరీరంలో కళ్లు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని ఆమె ప్రజలకు హితవు పలికారు. ఈ శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలిస్తామని ఆమె తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని, వారు చెల్పూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని శ్రీమతి సరిత వివరించారు. కంటి సమస్యలు ఉన్నవారికి వైద్యులు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కంటి పరీక్షలు చేయించుకున్న ప్రజలు జయన్న ఫౌండేషన్ మరియు శంకర ఐ హాస్పిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని జయన్న ఫౌండేషన్ ప్రకటించింది.

# హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో 'యాత్ర దానం' పథకం ప్రారంభం...




**హుజురాబాద్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రయాణీకుల సౌకర్యార్థం, పేద ప్రజలకు సేవ చేసే ఉద్దేశ్యంతో హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో కొత్తగా 'యాత్ర దానం' పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకాన్ని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఐ సారయ్యతో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులు లేదా ఇతర ప్రజల బృందాల కోసం ఆర్టీసీ బస్సులను తక్కువ ధరకు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. దీనివల్ల నిరుపేదలకు ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో ప్రయాణించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ పథకం కింద 200 కిలోమీటర్ల లోపు ప్రయాణాలకు బస్సుల అద్దె ధరలు చాలా తక్కువగా ఉంటాయి. ఎక్స్ప్రెస్ బస్సులకు రూ.26,707, సూపర్ లగ్జరీ బస్సులకు రూ.29,752, డీలక్స్ బస్సులకు రూ.32,587, రాజధాని బస్సులకు రూ.43,507 గా నిర్ణయించారు. ఈ పథకం విజయవంతమైతే, ఆర్టీసీకి అదనపు ఆదాయం సమకూరడమే కాకుండా, సమాజంలోని నిరుపేదలకు సాయం చేయాలనే లక్ష్యం కూడా నెరవేరుతుందని డిపో అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**• లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం**

**• బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరిక**



**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల్లో 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాలకు గాను రూ. 570 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు బకాయి లో ఉన్నాయని, దీంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందుల కు గురి చేస్తున్నాయని, విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ప్రభుత్వం స్కాలర్షిప్ లు చెల్లించక పోవడం మూలంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యా లు విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం మూలంగా ఉన్నత చదువులకు దూరమవు తున్నారని వేణుగోపాల్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను ఇప్పటికైనా విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాల ని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**• ఎల్తూరి సాయికుమార్ స్వేరోస్ డిమాండ్**

**• సంక్షేమ హాస్టల్ సమస్యలపై బైక్ యాత్ర ప్రారంభం**




**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి ద్విచక్ర వాహన (బైక్) యాత్రను ఎస్ఎస్ యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ స్వేరోస్ జెండా ఊపి ప్రారంభించారు హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో,సంక్షేమ హాస్టళ్ళ పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థులతో కలిసి బైక్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ స్వేరోస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ప్రైవేటు, సంక్షేమ హాస్టళ్లు విద్యార్థులకు అనేక మైనటువంటి సమస్యలు నెలకొన్న సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి బైకు యాత్ర అనే పేరిట జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లు గురుకుల, పాఠశాలలు, ప్రతి ఒక్క హాస్టల్ కు వెళ్లి అక్కడ ఉన్న విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలనే సంకల్పంతో ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనము, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం తో ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయేలా ఈ యాత్రను సెప్టెంబర్ 15నుంచి 20వ వరకు కొనసాగిస్తామని తెలిపారు, ఈ యాత్రలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కమిటీ పిలుపు నిచ్చారు, రాష్ట్రంలో విద్యార్థుల ఫండ్స్ పేరుక పోవడం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడం రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుచేటని విమర్శించారు ఇప్పటికైనా ఈ యాత్ర ద్వారా విద్యార్థుల సమస్యలను ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజవెల్లి శ్రావణ్, చెట్టుపల్లి శివకుమార్, శ్రీకాంత్, దేవరాజు, కార్తీక్, నాగరాజు, శ్రీనాథ్, అనిల్, సిద్ధార్థ్, దేవరాజ్, మున్నా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్‌లు పెంచాలని తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా




**రామడుగు,సెప్టెంబర్ 15 (పీసీడబ్ల్యు న్యూస్):** వికలాంగులపెన్షన్ల పెంపు కోసం రామడుగు మండలం తాసిల్దార్ కార్యాలయం ముట్టడించిన వి హెచ్ పి ఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000/- కు పెంచాలని, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత, బీడీ కార్మికులతో పాటు మిగితా పెన్షన్ దారుల పెన్షన్ రూ 2000/- నుండి రూ 4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్ పి ఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో రామడుగు తహసిల్దార్ కార్యాలయల ముందు ధర్నా చేశారు. నాయకులు మర్రి కుమార్ చిమ్మల్ల శ్రీనివాస్ జనార్దన్ మాట్లాడుతూ " పెన్షన్ దారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల పెన్షన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు . దొరలు, భూస్వాములు,సంపన్నుల పక్షాననే రేవంత్ ఉన్నారు తప్ప పేద వర్గాల పక్షాన లేడు అనేది పెన్షన్ దారుల విషయంలో రుజువైంది అని అన్నారు. 4000 పెన్షన్లు సరిపోక వికలాంగులు, 2000 పెన్షన్లు సరిపోక వృద్ధులు వితంతువులు ఇతర చేయూత పెన్షన్ దారులు గోస పడుతుంటే రేవంత్ రెడ్డి కనీసం చలనం లేదని అన్నారు .మాట ఇచ్చి ఇరవై రెండు నెలలు దాటినా ఇంకా నిలబెట్టుకోక పోవడం రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి నిదర్శనం. ఇకనైనా తీరు మార్చుకొని తక్షణమే అన్ని రకాల పెన్షన్లు పెంచాలి. అలాగే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ నెల 21 నుండి 26 వరకు అన్ని గ్రామ పంచాయితీల వద్ద దీక్షలు చేపడతామనిహెచ్చరించారు. పెన్షన్లు పెంచుడో లేదా రేవంత్ దిగిపోవుడో ఏదో ఒకటి తేల్చుకుంటామని హెచ్చరించారు. ధర్నా అనంతరం ఎమ్మార్వోరాజేశ్వరి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బెజ్జంకి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రాజన్న మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని అంజయ్యజట్టిపల్లి రామవ్వ అమీనా బేగం కవిత జరీనా శ్రీ పద మహేష్ చారి జోగిని రవీందర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమ్: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**రామడుగు,సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలంలోనిఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. మండలంలోని 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగనాథ శర్మ, ఎస్ఐ రాజు, ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, పద్మజ, దత్తాత్రేయ, ఏల్లయ్య, భగవంతయ్య,ఎంపీడీవో రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి,సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ కోల రమేష్ అంజని ప్రసాద్ పంజాల శ్రీనివాస్ గౌడ్ బాపు రాజు కర్ణ శీను. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు స్వామి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ సుధీర్ ఆంజనేయులు, , లక్ష్మణ్, శేఖర్ రవి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మెదక్ జిల్లా 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బ్యాట్మెంటన్ సెలక్షన్స్

**బ్యాడ్మింటన్ సెలక్షన్ పోటీల్లో 170 మంది క్రీడాకారుల ప్రతిభా ప్రదర్శన.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి మెదక్ జిల్లా 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ సెలక్షన్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 170 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. అండర్-14 బాలికల విభాగం - 20 మంది క్రీడాకారులు, అండర్-14 బాలుర విభాగం - 64 మంది క్రీడాకారులు, అండర్-17 బాలికల విభాగం - 22 మంది క్రీడాకారులు,అండర్-17 బాలుర విభాగం - 64 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా గూడెం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు నర్రబిక్షపతి పటేల్, కమ్మరి చందు,పాటి శ్రీనివాస్, బ్యాటరీ శంకర్, సాయిరాం నగర్ కాలనీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, రమేష్, కాలనీ నాయకులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ పోటీలకు వీరస్వామి బ్యాడ్మింటన్ అకాడమీ ఆతిథ్యం అందించింది. పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరస్వామి గారు, సెక్రటరీ శ్రీనివాస్ రావు గారు, పీడీలు సత్యారావు, విజయ్ కుమార్, కిష్టయ్య, రమేష్, కరుణాకర్ రెడ్డి, రవి మరియు గోపాల్ గౌడ్ గారు పవన్ రాజ్ ,భాగ్యలక్ష్మి కృషి చేశారు.




# వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఏఎన్ఎంలకు ఎన్‌సిడి వర్క్ నుండి మినాయంపు ఇవ్వాలి

**● జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఏఎన్ఎంలు**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఏఎన్ఎం లకు ఎన్ సి డి వర్క్ నుండి మినహాయింపు ఇవ్వాలి అని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి వ ా ట ్ల డ ్ ు త ్ ా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఏఎన్ఎం లకు అధిక పనిభారం పెంచే ఎన్ సి డి వర్క్ డి ఈ ఓ లతో చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకొని ఆందోళన, పోరాటం చేస్తామని హెచ్చరించారు. రెగ్యులర్ ఏ ఎన్ ఎంలు,రెండవ ఏ ఎన్ ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ ఎన్ ఎంలు,ఈసి ఏ ఎన్ ఎంలు,హెచ్ ఆర్డి ఏ ఎన్ ఎంలు,ఇతర ఏ ఎన్ ఎంలు అందరు అనేక సమస్యలతో బాధపడుతున్నారు, ప్రధానంగా పని ఒత్తిడి, ఏకకాలంలో అనేక టార్గెట్స్ కేటాయించి,వివిధ యాప్ ల పేరుతో ఆఫ్ లైన్ లో,ఆన్ లైన్ లో 100% పూర్తిచేయాలని ప్రతి వారం టార్గెట్స్ గ్రూపులలో షేర్ చేసి మానసికంగా వేధిస్తున్నారు,దీని మూలంగా ఏఎన్ఎంలు అందరు తీవ్ర అనారోగ్యం పాలవుతు విధులను నిర్వహిస్తున్నారు,ఈ మధ్యకాలంలో ఎన్సిడి పూర్తి చేయాలని,ఆధార్ బేసుడు అటెండెన్స్ సిస్టంలో హాజరువేయాలని,ఇతర కార్యక్రమాలు జిల్లా అధికారులు విపరీతమైన ఒత్తిడి చేస్తున్నారు,కానీ మనకు రావలసిన హక్కులు ఏ ఒక్కటి కూడ ( పెండింగ్ బిల్లులు,స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు,కాంట్రాక్టులో ఉన్నవారిని రెగ్యులర్ చేయడం,మనం ఎదుర్కొంటున్న ఇతర అన్ని సమస్యలు ) అమలు చేయడం లేదు,కావున ఏఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు జయ,సంపూర్ణ,రాధిక, శ్యామల, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# మా కడుపు కొడుతున్నారు మమ్మల్ని పట్టించుకోండి మహాప్రభు

**● త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆవేదన**

**● పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇష్టారీతిన ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి తమ కడుపు కొడుతున్నారని సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గ్రామాల రైతులు తమ ఆవేదనను చెప్పుకున్నారు.తమ భూములు కోల్పోకుండా, అలైన్మెంట్ లో మార్పులు చేసే విధంగా తమ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీయాలని, పాత అలైన్మెంట్ ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని గోడువెల్లబోసుకున్న రైతులు.ఈ సందర్భంగా వారికి భరోసా కల్పించి రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చాను.రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్ )ప్రాజెక్టు అలైన్మెంట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిగా మారుస్తూ పేద రైతుల పొట్ట కొడుతుండటం దుర్మార్గం.కాంగ్రెస్ అనాలోచిత చర్యల వల్ల రైతులు పంట భూములను కోల్పోతున్న పరిస్థితి. పచ్చటి పొలాల గుండా అలైన్మెంట్ చేసి, రైతన్న నోట్లో మట్టి కొడుతున్నారు.రీజనల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ తో రేవంత్ రెడ్డి ఆడుతున్న ఆటలు పేద రైతులకు శాపంలా మారాయి.ఉత్తర భాగాన అలైన్మెంట్ మార్పు వల్ల సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలంలోని గిరిమాపూర్, తుమ్మరపల్లి, అలియాబాద్, మారేపల్లి, రాంపూర్ తాండ, గోటిలగుట్ట తండా,మాచేపల్లి తండా, శివన్న గూడెం,గంగారం గ్రామాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.ముఖ్యంగా ఈ గ్రామాల్లో ఎక్కువగా ఉన్న ఎస్టీ, ఎస్సీ బీసీ రైతులే .అలైన్ మెంటు మార్పుతో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన రైతులే తీవ్రంగా నష్టపోతున్నారు.రైతులు భూములు కోల్పోకుండా మొదటగా ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం గిర్మాపూర్ చేవెళ్ల మీదుగా ప్రతిపాదించింది. కాని రేవంత్ రెడ్డి మాత్రం తన స్వలాభం కోసం వికారాబాద్, పరిగి, కొడంగల్ మీదుగా ట్రిపుల్ ఆర్ మార్గాన్ని అష్టవంకరలుగా తిప్పుతూ పచ్చటి పొలాలను మాయం చేసే కుట్రకు తెరలేపారు.ఓఆర్ఆర్ నుండి ట్రిపుల్ ఆర్ వరకు 40 కిలోమీటర్లు దూరం ఉండవలసి ఉండగా 23 కిలోమీటర్ల దూరంలో త్రిబుల్ ఆర్ ను ప్రభుత్వం చేపట్టింది. సొంత భూములకు మేలు కలిగేలా ముఖ్యమంత్రి అలైన్మెంట్ ను అడ్డగోలుగా మార్చడం దుర్మార్గం.గంగారం శివన్న గూడెం గ్రామంలోని పూర్తి భూమి కోల్పోయి గ్రామం మొత్తం నిర్వాసితులు అవుతున్నారు. ఇంతమంది రైతుల ఆవేదన రేవంత్ రెడ్డికి అర్థం అవడం లేదా.ఒక ఊరికి ఊరే పూర్తిగా నీ ధన దాహానికి బలైతుంటే కనీసం నీకు దయలేదా..రేవంత్ రెడ్డీ ?ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల భూములు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతుల పొలాలు మాత్రమే నష్టపోయేలా ప్రతిపాదించడం సిగ్గుచేటు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును



భవిష్యత్ అవసరాలకు అనుకూలంగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రతిపాదించి రైతుల భూములు ఎక్కువగా నష్టపోకుండా అలైన్మెంట్లు చేస్తే, రేవంత్ రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారు.ఎన్నికల ముందు ట్రిపుల్ ఆర్ ను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత పేద రైతులను బలి చేస్తూ కాంగ్రెస్ నాయకుల భూములను కాపాడుతున్నది.ఇది కేవలం సంగారెడ్డి నియోజకవర్గ సమస్య కాదు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో ప్రభుత్వం నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ ఇష్టారీతిగా అలైన్మెంట్ ని మారుస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ను ఓఆర్ఆర్ నుంచి 40 కిలోమీటర్లు బదులుగా 28 కిలోమీటర్లకు కుదించడానికి నిరసిస్తూ భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు.మధ్య నుండి రోడ్డు వెళ్లడం వలన మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదుట్రిపుల్ ఆర్ పేరిట వేలాది ఎకరాలు సేకరించే క్రమంలో పెద్దల కోసం ఆలైన్‌మెంట్ మార్చి పేద, మధ్యతరగతి కుటుంబాల పొట్టలుగొట్టే ప్రణాళికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్‌లో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ వివరాలను యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్లగొండ, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో ఉన్న భూముల సర్వే నంబర్ల వివరాలతో ప్రభుత్వం ప్రచురించింది. ఇందులో ఎక్కువగా రైతుల భూములే కోల్పోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయం వల్ల భూములు కోల్పోతున్న రైతులు అన్ని జిల్లాల్లో ఆందోళనకు దిగుతున్నారు.జీవనాధారమే లేకుండా పోతుందని కడుపుమండిన వేలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రోడ్లపై కొచ్చి నిరసనలు తెలుపుతున్నారు.పాత ఆలైన్‌మెంట్ మార్పును నిరసిస్తూ హైదరాబాద్-శ్రీశైలం హైవేపై మాలేపల్లి, పోలేపల్లి, సింగంపల్లి, సంకటోనిపల్లి రైతులు సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా ఆందోళనలకు దిగినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదు.నాడు ఫార్మా సిటీ వద్దు అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు.నాడు రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు.రేవంత్ రెడ్డి గారూ.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా.భువనగిరి లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీ గారితో.. ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు.కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు.ఇప్పటికైనా కళ్లు తెరిచి ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుపై రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదు.తన స్వ లాభం కోసం అలైన్ మెంటు మారుస్తున్న రేవంత్ కు రాష్ట్రం తో పాటు రైతుల ప్రయోజనాలు పట్టడం లేదు పదే పదే అలైన్ మెంట్ మారుస్తుండటం తో కేంద్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ ను తిరస్కరించే పరిస్థితి వచ్చింది.రాష్ట్ర ప్రభుత్వ సొంత డబ్బులతో ట్రిపుల్ ఆర్ చేపడితే అది ఖజానా కు పెను భారం కాదా ?సొంత భూముల కోసం అలైన్మెంట్లు మార్చడం వల్ల వేలకోట్ల భారం రాష్ట్ర ప్రజలపై పడుతున్నది. అందిన కాడికి దోచుకోవడం కోసం ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మారుస్తున్న తతంగం పై వెంటనే విచారణ జరగాలి.ట్రిపుల్ ఆర్ నిర్మాణం తన ఇంటి వ్యవహారం కాదని రాష్ట్రం ,రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టే చర్యలు ఆపక పోతే బీఆర్ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరిస్తున్నాం.దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా, దక్షిణ దిక్కున 40 కిలోమీటర్లు పరిగణలోకి తీసుకున్నట్లుగానే, ఉత్తర భాగాన పరిగణలోకి తీసుకోవాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే ప్రభుత్వాన్ని నిలదీస్తాం. సమస్య పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది.

# ములుగు పట్టణంలో దుబాసి లక్ష్మీ నరసమ్మకు నివాళులు



**ములుగు, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**ములుగు పట్టణానికి చెందిన దుబాసి రమేష్ (బాంబే క్లాత్ స్టోర్) మాతృ మూర్తి దుబాసి లక్ష్మీ నరసమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ వార్త తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి గారు వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.లక్ష్మీ నరసమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయ్ రామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, అనుమల సురేష్, వేల్పుల సత్యం, గండి కుమార్, దొడ్డపల్లి రఘుపతి, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, ఎండి నాజర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాసీందేవిపేటలో ప్రకాష్‌కు నివాళి



**ములుగు, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**ములుగు మండలంలోని కాసీందేవిపేట గ్రామానికి చెందిన కవ్వంపల్లి ప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందగా, బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్మ రమేష్ రెడ్డి గారు ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి కుటుంబానికి ఆర్థికంగా 9,000 రూపాయల సహాయం అందజేశారు.కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్, మాజీ ఎంపిటిసి దేవినేని స్వామి రావు, భాస్కర్, రాజా హుస్సేన్, సుదర్శన్, సిరికొండ రవి, ఎండీ, అంకుష్, లియకత్ అలీ, అజార్, సుద్దాల రాములు, నర్సయ్య, మేడదుల ఐలయ్య, రఘునాథ్ రావు, సలేందర్ రావు, స్వామి రావు, సంపత్, ప్రభాకర్, కటుకూరి రవి, యాటల సాంబయ్య తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్...

**● కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారం**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఈ రోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి మేనేజర్ అరుణ్ కుమార్, జిహెచ్ఎంసి శానిటైజేషన్ సూపర్వైజర్ పవన్ SFA సాయి లతో కలసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీలో పలు చోట్ల డ్రైనేజీ లైను చెత్తా చెదారంతో పేరుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందిని పురమాయించి పూడికతీత పనులు చేయించడం జరిగింది.అనంతరం కాలనీలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులు కాలనీలోని రోడ్లను సరిగా ఉడవడంలేదని కాలనీవాసులు తెలియజేయగా కార్పొరేటర్ జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతూ, కాలనీలోని రోడ్లను ప్రతి రోజూ చెత్త లేకుండా ఉడావాలని, పనిలో అలసత్వం సహించబోమని ఆదేశించారు.



# అన్ని దానాల కన్నా మిన్న అర్టీసీ యాత్ర దానం గొప్పదన్న...



**ఎన్నో దానాల పేర్లు విన్నాం, నిరుపేద విద్యార్థులు, దివ్యాంగులు విహారయాత్రలకు వెళ్లేందుకు మీ వంతు సహాయం చేయండి.**

**టీ జి ఎస్ ఆర్ టి సి లో నూతనంగా ప్రవేశపెట్టిన యాత్ర దానం.**

**తొర్రూరు టీ జిఎస్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ పద్మావతి వెల్లడి.**





**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేద విద్యార్థులు కావచ్చు, ఎటు వెళ్లలేని వృద్ధులు కావచ్చు, అనాధ పిల్లలు, దివ్యాంగులకు చక్కటి చదవకాశం యాత్ర దానంగా మీ వంతు సహాయం సహాయం చేసినప్పుడు మీకు కొంత పుణ్యమే కలుగుతుంది.మానవ సంబంధాల వారధి మానవత్వపు బహుమతి దాతలు వ్యాపారవేత్తలు కావచ్చు, శాసనసభ్యులు కావచ్చు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందముగా ముందుకు వచ్చి యాత్ర దానంఅనే మహెూన్నత కార్యక్రమం లో భాగస్వాములు కావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం ద్వారా ఆనాధలు, నిరాశ్రాయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులకు ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహార యాత్రలకు వెళ్లే అవకాశం మీ ద్వారా ఆనందాన్ని పొందుతారు. సంతోషాకరమైన రోజుల లో ఈ యాత్ర ద్వారా ఆనందింప చేయవచ్చు. సమాజహితనికి ప్రజా ప్రతినిధులు, కోర్పొరేట్ సంస్థలు, వ్యాపార వేత్తలు, ఎన్జీవో లు ఈ యాత్ర దానము కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటున్నాము. ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడం తో పాటు సామాజిక భాద్యత గల సంస్థ గా ముందుకు వచ్చి యాత్ర దానం కార్యక్రమాన్ని టీ జీఎస్ ఆర్టీసీ ప్రారంభించింది.యాత్ర దానం బస్సు ల బుకింగ్ కోసం 9959226053.7032182456 నంబర్లను సంప్రదించగలరని కోరుకుంటున్నాము. తొర్రూరు టీజిఎస్ఆర్టిసి డిపో పద్మావతి.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

**• టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన • భారీగా హాజరైన విలేకరులు • మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు**







**ఖమ్మం, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హెూరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కావాలని, దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు. ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. **ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు..** టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో...టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు. **నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన...** తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావుతో పాటు ఆ ఛానల్ కెమెరామెన్, మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని జిల్లా పరిషత్ (అంబేద్కర్) సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, శాటిలైట్ చానళ్లకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, కేబుల్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కలవకొలను హరీష్, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్టివి జిల్లా ఇన్చార్జి ఉదయ్, శేఖర్, టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, సంతోష్, కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్, మహేందర్, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు శ్రీధర్, నారాయణ, సత్యనారాయణ, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపుపొందిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ మేకల రమేష్



**చిట్యాల సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలకేంద్రంలో ని ఆదర్శ పాఠశాల కళాశాలలో మండల స్థాయిలో నిర్వహించినటువంటి ఆటల పోటీలలో అండర్ 14 అండర్ 17 బాలబాలికల స్థాయిలో కబడ్డీ వాలీబాల్ ఖో ఖో పోటీలలో భార్గవ్ తేజ రోహన్ ఉమేష్ చరణ్ తేజ తరుణ్ విశాల్ ప్రణయ్ రామ్ చరణ్ సలీం సమీరా చందన మండల స్థాయికి ఎంపికైనందున పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ విద్యార్థులను అభినందించారు ఆటల పోటీలు ఉత్సాహానికి ఐకమత్యానికి మానసిక వికాసానికి నిదర్శనం అని అన్నారు మండల స్థాయిలో మా పిల్లలు గెలుపొంది నందుకు అభినందనీయమని దీనికి ప్రోత్సహించిన పాఠశాల కళాశాల పిటి అశోక్ ని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తిరుమల తిరుపతి స్వామివారిని దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర దంపతులు




**వరంగల్. సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు సోమవారం తెల్లవారుజామున కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు,ఆలయ అధికారులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలతో పాటుగా వారి కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,మనవళ్లు సనవ్,సౌరవ్, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్-సమంత, వారి కూతురు, తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. **కేసీఆర్ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి: ఎంపీ రవిచంద్ర** తెలంగాణ రాష్ట్రం,ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని, తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు ప్రజా జీవితంలో వర్థిల్లాలని ఎంపీ శ్రీవెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.

## కరీంనగర్ జిల్లా తహసీల్దార్ ఆఫీస్ ముట్టడి...



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు అనవేన కౌసల్య ఆధ్వర్యంలోవికలాంగుల వృద్ధుల వితంతువుల చేయూత పెన్షన్ దారులు మరియు కొత్త పెన్షన్ దారులు తహసీల్దార్ కార్యాలయం. ముట్టడిని విజయవంతం చేయడం జరిగింది, కరీంనగర్ జిల్లా కేంద్రంలోనీ వాడవాడ ప్రతి వార్డు నుండి రావడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నరూ, రాబోయే స్థానిక ఎన్నికలల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతామణి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేయడం జరిగిందనీ, కరీంనగర్ జిల్లా తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్.అర్.పి.ఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజు, ఎమ్.ఆర్.పి.ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ వి.హెచ్.పి.ఎస్ కరీంనగర్ ఉపాధ్యక్షురాలు గంటి స్వరూప వి.హెచ్.పి.ఎస్ జిల్లా కన్వీనర్ అనవేనా కౌసల్యసీపీహెచ్ఎస్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ దేవసాని ప్రియదర్శని సీపీహెచ్ఎస్ మేకల చలం తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో 17న మెగా రక్తదాన శిబిరం

**• మోడీ జన్మదినం , విమోచన దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం**

**• సేవాభావంతో ప్రజలు ముందుకు రావాలి**

**• బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో ఈనెల 17వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం ప్రకటించారు.ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరగనుందని తెలిపారు. సేవా భావంతో రక్తదానం చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కాపాడబడతాయని, ప్రతి పౌరుడు ఒక ప్రాణరక్షకుడిగా నిలుస్తారని అన్నారు. మోడీ జన్మదినాన్ని గుర్తించేందుకు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఖమ్మంలో రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆయన వివరించారు. అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవం, మోడీ జన్మదినం ఒకే రోజు రావడం చారిత్రక ప్రత్యేకత. ఈ సందర్భాన్ని గుర్తించేందుకు పార్టీ తరఫున శ్రేయోభిలాషులు, యువత, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి ప్రజలందరూ ముందుకు వచ్చి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు.



# భారత రత్న మోక్ష గుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివి





**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఎన్ ఐ టీ) వరంగల్ లో ఇంజనీర్ల దినోత్సవం – 2025 ను సెప్టెంబర్ 15 న బోస్ హాల్, సెమినార్ హాల్స్ కంప్లెక్స్ లో ఉత్సాహంగా నిర్వహించా రు. ఈ వేడుకను భారత రత్న సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి ని పురస్కరించుకొని, ఆయనను స్మరించు కోవడానికి నిర్వహించారు.ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ బిద్యధర్ సుభూధి సర్ విశ్వేశ్వరయ్య కు పుష్పాంజలి ఘటించారు. ఆధునిక ఇంజనీరింగ్ మరియు దేశ నిర్మాణానికి ఆయన అందించిన అమూల్యమైన సేవలను ప్రొఫెసర్ సుభూధి స్మరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కృత్రిమ మేధ, స్వచ్ఛమైన రవాణా, క్వాంటం కంప్యూటింగ్, ఆధునిక తయారీ రంగాలలో ఇంజనీరింగ్ ప్రతిభ అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు విశ్వేశ్వరయ్య వంటి మహాను భావుల నుండి ప్రేరణ పొందాలని, స్వయం సమృద్ధి మరియు సాంకేతికంగా ముందంజలో ఉన్న దేశ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సంవత్సరం ఇంజనీర్ల దినోత్సవం “డీప్ టెక్ అండ్ ఇంజనీరింగ్ ఎక్సలెన్స్ డ్రైవింగ్ ఇండియాస్ టెక్నేడ్” అనే అంశంతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా “ఇంజనీరింగ్ ఐడియాస్ టు ఎంట్రెప్రేంయూరియాల్ ఇంపాక్ట్” అనే అంశంపై ఎపిక్ బైక్స్ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అరాధ్ వేముల (ఎన్ఐటీ వరంగల్ అల్యూమినస్ %-% బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్, 2014) ఆహ్వానిత ఉపన్యాసం అందించారు. ఇంజనీరింగ్ విద్యార్థి నుండి విజయవంతమైన సాంకేతిక వ్యాపార వేత్తగా మారిన తన ప్రయాణాన్ని ఆయన పంచుకుంటూ, యువ ఇంజనీర్లు సృజనాత్మకత మరియు ఆవిష్కరణ వైపు అడుగులు వేయాలని ప్రేరణనిచ్చారు.

# వికలాంగుల పింఛన్లు పెంచి ప్రభుత్వ ఆదుకోవాలి

● తహసిల్దార్ గారికి వినతిపత్రం అందజేత



**చిట్యాల సెప్టెంబర్ 15(పీసిడబ్ల్యూ న్యూస్):** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చిట్యాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొడ్డ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలపై చిట్యాల తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులతోని యుద్ధం చేస్తుందని 22 నెలలు నుండి పింఛన్లు పెంచకపోవడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పింఛన్లు పెంచి ఇవ్వాలని లేకపోతే స్థానిక ఎన్నికల్లో చిత్తుగా వృద్ధులు వికలాంగులు వితంతువులు ఓడిస్తారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు చేనేత బీడీ గీత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా నాయకులు జేరిపోతుల ఓదెలు. సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మండల నాయకులు మున్నేర జిల్లెల్ల పోశాలు దుర్గయ్య ఐలయ్య రాజమ్మ లక్ష్మి భద్రయ్య రాజయ్య చేరాలు బొట్ల రవి వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్ విహెచ్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.పేద కుటుంబాల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా కృషి జరుగుతోందని పాలకుర్తి ఎమ్మెల్యే పేర్కొన్నారు.తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 78 మంది లబ్ధిదారులకు 78,09,048 రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి – షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పెళ్లిళ్లు గౌరవప్రదంగా జరిగేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఎన్నో కుటుంబాలకు సంతోషం నింపుతున్నాయని అన్నారు. ప్రతి పేద కుటుంబం కలల పెళ్లి జరగాలని, ఎవరికీ ఆర్థిక ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పథకాలను అందిస్తోంది. నా నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి ఈ సదుపాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను అని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ – మా పెళ్లిళ్లలో ఆర్థిక సహాయం అందించి మాకు అండగా నిలిచినందుకు ఎమ్మెల్యే కు , ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పాల్గొన్నవారుఎంపీడీఓ, తహసీల్దార్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కన్నుల పండుగలా సాగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం తొర్రూరు మండలంలోని పేద కుటుంబాలకు ఆనందం నింపింది. సంక్షేమ పథకాల రూపంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయం పేదల జీవితాలకు అండగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు..

# ప్రజలకు మెచ్చిన ప్రజా సేవకుడు మాలోత్ నెహ్రూనాయక్.

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్**



**కురవి సెప్టెంబర్ 15(పి.సి.డబ్ల్యూ న్యూస్):** పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా అంటే నేనున్నాననే అభయమిచ్చే నాయకుడు ప్రజలు అందరూ మెచ్చిన ప్రజా సేవకుడు డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి ఎందరో పేద ప్రజల మనసు గెలుచుకున్న మహానేత మన డోర్నకల్ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ను ఈరోజు హైదరాబాదు నిజాంపేటలోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలువేర్ అనిల్ డోర్నకల్ టౌన్ యువజన కాంగ్రెస్ నాయకులు అసిక్ ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ నవీన్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తండా వాసుల చిరకాల కోరిక నెరవేరిన వేళ

**గ్రామంలో ఊరేగింపుగా తరలివచ్చి నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**రవాణా సౌకర్యంతో నెరవేరిన తాండ వాసుల కల. -రవాణా సౌకర్యం ప్రజలు పెద్దఎత్తున ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికిన తండా వాసులు..**







**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సూర్య తండా,ఏక్యా తండాలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా హనుమకొండ డిపోకు చెందిన కొత్త బస్సు సర్వీస్ ను సోమవారంప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా పాలుపంచుకున్నారు. ఎన్నో దశాబ్దాలుగా రవాణా సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న రాయపర్తి మండలంలోని సూర్య తండా, ఎక్యా తండా గ్రామ ప్రజల కోరికలు నేడు నెరవేరాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా, వరంగల్ సూర్య తండా,ఎక్యా తండా, అన్నారం గ్రామాల మీదుగా నడిచే నూతన బస్సు సర్వీస్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రవాణా సౌకర్యం ఈరోజు వాస్తవం కావడం పట్ల ఆనందంగా ఉందని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, గృహిణులు ఇలా ప్రతి ఒక్కరికీ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు.తండా గ్రామాల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. నా నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలే నాకు ప్రాధాన్యం. మీ అవసరాలను తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.**జనహర్షం మధ్య బస్సు ప్రారంభం** నూతన బస్సు సర్వీస్ ప్రారంభం సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందంతో మురిసిపోయారు. చాలా కాలంగా తమకు ఎదురైన రవాణా సమస్యలకు పరిష్కారం దొరకడంతో కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఇకపై సౌకర్యవంతంగా ప్రయాణించే వీలుంటుందని, వరంగల్ పట్టణం వంటి కేంద్రాలకు చేరుకోవడం సులభమవుతుందని సంతోషం వ్యక్తం చేశారు.**గ్రామస్తుల కృతజ్ఞతలు**ఈ కార్యక్రమంలో మాట్లాడిన గ్రామ పెద్దలు – మా తండాకు ఎన్నాళ్లుగానో రవాణా సౌకర్యం కోసం ఎదురుచూశాం. ఈరోజు ఆ కల నిజమైంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేసిన కృషి వల్లే ఇది సాధ్యమైంది. ఎమ్మెల్యేకు మా గ్రామస్తుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు..

# తాటికొండ రాజయ్య చేపట్టిన పాదయాత్రలో బిఆర్ఎస్ నాయకులు..



**వరంగల్. సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగనాథ్‌పల్లి మండల పరిధిలోని కూర్చపల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య చేపట్టిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి , హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్. మరియు గ్రేటర్ వరంగల్ తొలి మేయర్. వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. సందర్భంలో నన్నపునేని నరేందర్ పాదయాత్రలో భాగంగా మాట్లాడుతూ :వాగ్దానాలు, పరుగు–పిల్లులు ు ప్రజల ఆశలు పొగడి పెట్టుకున్న కాంగ్రెస్ భ్రమ: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో గత కల్పితపనితనం స్పష్టమైందని, ఆ హామీలు ఇప్పటికీ ఒక్క హామీ కూడా పూర్తిగా చేయలేదని. .విద్యా, విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు నష్టపోతున్నట్టు: ఫీజు రీఈంబర్స్మెంట్ సంక్షోభం వల్ల విద్యా సంస్థలు సస్పెండ్ అవుతున్నదని, సంక్షేమ హామీలన్నీ మిగిలి పడి ఉన్నాయని మండిపడ్డారు. .పార్టీ అంతర్గత వైథ్యాలు, అనిశ్చితి ు జనహితానికి విఘాతం: స్థానికంగా కూడా కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు, దలీయ ప్రక్రియలు గట్టిగా కనిపిస్తున్నాయని, వర్గ అనుచరుల విషయంలో అవగాహన%–%న్యాయతత్వం లేకపోవడం రైతు, కూలీ, ఊరిపే బతుకుదైన వర్గాలపై నిర్లక్ష్యాన్నే కొనసాగిస్తే రాబోయే పోరాటాలకు మనం సిద్ధమవుతామనినరేందర్ అన్నారు. ప్రజలకు గట్టి పిలిపిస్తూ, ఈ పాదయాత్రలను ప్రజాస్వామ్య ఉద్యమంగా ప్రత్తిపాదించారు. "ఎవరైతే ప్రజలపై వాగ్దానాలతో మోసగిస్తారో, వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని తెలియజేయడం జరిగింది ఈ పాదయాత్రలో స్టేషన్ఘన్పూర్ మండల పరిధిలోని మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు యువజన నాయకులు పాల్గొన్నారు



# హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయం ముట్టడి ..."

**● "పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం ..." ● కందుకూరి సోమన్న మాదిగ హనుమకొండ జిల్లా ఇంచార్జ్**



**హన్మకొండ సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెస్పి రాష్ట్ర కమిటీ నాయకులు హసన్ పర్తి మండల ఇన్చార్జి ఆరేపల్లి పవన్ మాదిగ అధ్యక్షతన హనుమకొండ జిల్లా లోని హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీనీ నెరవేర్చే వరకు వికలాంగులకు 6000. చేయూత పెన్షన్ దారులకు 4000 పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న 10 లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కార్యచరణ లో భాగంగా హనుమకొండ జిల్లా లోని హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వేలాది మందితో పెన్షన్ దారులతో ముట్టడించామ ని తెలిపారు ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిల బెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాది మంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. లేని పక్షంలో ఈ నెల 20 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల ముందు నిరవధిక దీక్ష ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు. పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్ కి అనుకూలంగా ఓట్లు వేయరని హెచ్చరించారు ఇప్పటి కైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల తహసిల్దార్ కి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హసన్ పర్తి మండల కో ఇన్చార్జి రాజారపు బిక్షపతి మాదిగ,వికలాంగుల కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు పోలేపాక ప్రభాకర్ వికలాంగుల సంఘంమండల కన్వీనర్ దామోదర్ గౌడ్ ఒంటరి మహిళ సంఘం మండల అధ్యక్షురాలు దామెర భాగ్య లక్ష్మి, స్వరూప శ్రీనివాసాచారి వికలాంగుల సంఘం తోపేల స్వరూప, సుంచు మల్లయ్య ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల కమిటీ సీనియర్ నాయకులు నాయకులు ఆనంద్ మాదిగ కుక్కమూడి మొగిలి మాదిగ బొక్క సాంబ రాజు మాదిగ మంద వీరస్వామి మాదిగ నమిన్ల సూర్యం విజయ్‌బొక్క సాంబరాజు మట్టెడ వెంకట్ పాల్గొన్నారు.

# మేడారంలో నూతన గుడి నిర్మాణం

**● ఆదివాసీ ఆచారాలు దెబ్బతినకుండా చర్యలు : మంత్రి సీతక్క**



**ములుగు, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క - సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో నూతన గుడి నిర్మాణానికి సంబంధించి సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా -శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు, గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు ఎటువంటి అవమానానికి గురికాకుండా సుందరంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. భక్తులు సులభంగా దర్శించుకునేలా యుద్ధప్రాతిపదికన గుడి నిర్మాణం చేపడతామని తెలిపారు. గిరిజన పూజారుల అభిప్రాయం మేరకే అన్ని మార్పులు జరుగుతాయని, గద్దెల ప్రాంతాన్ని 20 అడుగుల వెడల్పు, 80 అడుగుల పొడవుతో కొత్తగా ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి వివరించారు. చిన్న గద్దెల మార్పిడి వలన అపచారం జరుగుతుందని వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, పూజారుల సూచనల ప్రకారం మాత్రమే పనులు సాగుతాయని ఆమె స్పష్టం చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుపొందిందని, తాను ఈ జాతర సేవ చేసే అదృష్టం పొందినందుకు గర్వంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అమ్మవారి దీవెనల పట్ల అపారమైన విశ్వాసం కలిగి ఉన్నారని, వెయ్యి సంవత్సరాలు నిలిచేలా నిర్మాణం చేయాలని ఆయన ఆదేశించారని వెల్లడించారు. భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా, అమ్మవార్ల చరిత్ర ప్రతిబింబించేలా 700 రూపాలను గుర్తించి గుడి చుట్టూ ఏర్పాటు చేయనున్నామని మంత్రి తెలిపారు. యజ్ఞం కంటే గొప్పగా ఈ గుడి నిర్మాణాన్ని చేపట్టబోతున్నామని, రానున్న మహా జాతరలో భక్తులు అవలీలగా తల్లుల దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు మాట్లాడుతూ, పాలకులు ఇచ్చిన హామీ ప్రకారం నూతన గుడి నిర్మాణం జరుగుతుందని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం పనులు పూర్తి చేస్తే పూజారుల సంఘం సహకారం అందిస్తుందని తెలిపారు. కొన్ని సంఘాలు ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరీష్, ఆర్కిటెక్ట్, దేవాదాయశాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఈఓ వీరస్వామి, గిరిజన పూజారులు తదితరులు పాల్గొన్నారు

## టంగుటూరు జిపఉపాలో హిందీ దివస్ కార్యక్రమం

**యాదాద్రి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో సోమవారం రోజున హిందీ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కోడం రమదేవి పాల్గొని మాట్లాడుతూ హిందీ భాష జాతీయ భాష అని ఇది భారతదేశాన్ని భారతీయులందరినీ కలిపేటటువంటి భాషని హిందీ భాష ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే చేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు డ్రాయింగ్, పెయింటింగ్ , వక్తృత్వం, వ్యాసరచన మొదలగు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రవికుమార్, శ్రీనివాస్, కుమారస్వామి, వెంకటేష్, జయశ్రీ ,లింగయ్య, మహమ్మద్ పాల్గొన్నారు, చివరగా హిందీ ఉపాధ్యాయులు మహమ్మద్ ఖాజా అలీని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరూ ఘనంగా సత్కరించారు.

# సురక్షిత ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి: మంత్రి సీతక్క





**ములుగు, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం మొట్లగూడెం, ఎస్.ఎస్.తాడ్వాయి మండలం వెంగలపూర్ గ్రామాల్లో అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు నిర్మాణ పట్టాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ గృహాలను నిర్మించాలని లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని విడతలవారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో చేపట్టిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తికి వస్తున్నాయని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి తప్పనిసరిగా ఇల్లు మంజూరవుతుందని, కానీ లబ్ధిదారులు సురక్షిత ప్రాంతాల్లోనే ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు నిర్ణీత గడువులోపు నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణానికి ముందు మహిళా సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. ఇంకా ఇళ్లు రాని అర్హులైన కుటుంబాలు ఆందోళన చెందవద్దని, దశలవారీగా అందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే బేస్మెంట్ స్థాయికి చేరిన ఇళ్లకు సంబంధించిన నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ దేవ్‌రాజ్, ఎంపిడిఒలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరురా బొడ్డెమ్మ సంబరాలు

**● ఇది కన్నె పిల్లల పండుగ ● మంచి భర్తలు రావాలని కోరుకుంటారు.**




**తొరూరు ప్రతినిధి, సెప్టెంబర్ 15(పిసిడబ్ల్యు న్యూస్):** బొడ్డెమ్మ,బతుకమ్మ పండుగలు అత్యంత వైభవంగా మహిళలు జరుపుకునే పండుగలు. వినాయక చవితి తర్వాత వచ్చేది బొడ్డెమ్మ పండుగ. బతుకమ్మ పండుగకు ముందు వచ్చేది ఈ పండుగ. వివాహం కాని బాలికలు, కన్యలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. బొడ్డెమ్మ పండుగ అయిన జరుపుకోవడానికి ముఖ్య కారణాలు పెళ్లి గాని అమ్మాయిలు మంచి భర్త కావాలని తన దాంపత్య జీవితం సాఫీగా సాగేలా చూడాలని బొడ్డెమ్మను పూజిస్తారు. ఇది గౌరీ దేవిని ఆరాధించే ఒక రూపం. మట్టి, పూలతో ముడిపడిన బొడ్డేమను మట్టి పూలకున్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. ఎర్ర మట్టితో బొడ్డెమ్మను అలంకరించి పూలతో అలంకరించి తొమ్మిది రోజులు పూజలు చేస్తారు. భక్తులు ఆధ్యాత్మికంగా శుద్ధి అవుతారని నమ్ముతారు. ఇది భక్తుల మనసును ప్రశాంతంగా మారుస్తుందని బొడ్డెమ్మ పిల్లల పండుగ అయితే బతుకమ్మ పెద్దల పండుగ వినాయక చవితి తర్వాత వచ్చే భాద్ర పద పంచమి నుండి అమావాస్య వరకు తొమ్మిది రోజులు జరుపుకుంటారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు లైన్ లో 9వ వార్డులో బొడ్డెమ్మ సంబరాలను భక్తిశ్రద్ధలతో ఆ ప్రాంత వాసులు సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు కోలాటాలు పాటలతో ఆనందోత్సవాల మధ్య బొడ్డెమ్మ పండుగను జరుపుకుంటున్నారు. బొడ్డెమ్మ అనే పదం చిన్న కూతురుగా అనువదిస్తారు. 9 అంతస్తులుగా బొడ్డెమ్మ ఎర్ర మట్టితో తయారుచేసి తెల్ల పిండితో ముగ్గులు వేస్తారు. గౌరమ్మను చేసి రోజుకు ఒక నైవేద్యం పెడతారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు లైన్ విజయదుర్గ మహిళ సమూహము వారు బొడ్డెమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని ఈ పండుగ 19వ తేదీ వరకు కొనసాగుతుందని గ్రూప్ సభ్యురాలు జంపాల సత్యవతి, రామగిరి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.



# భారతదేశంలో విస్తరిస్తున్న పాశ్చాత్య విష సంస్కృతి...!

# ఎటు ఎటు పోతుంది సమాజం.....?

**పెళ్ళాలను, భర్తలను మార్చుకునే మార్చుకునే పాశ్చాత్య విషసంస్కృతి.**

**భారత్‌లోని హైదరాబాదుకు దశాబ్ద కాలంగానే గుట్టుచప్పుడుగా దాపురించింది.**

**ఇపుడు తన విషసంస్కృతి వ్రేళ్ళ ని విస్తరిస్తోందనిపిస్తోంది.**

**అగ్నిసాక్షిగా తాళి కట్టిన భర్త.. తన పెళ్ళాన్ని ఇంకొకడికి అప్పజెప్పి,ఇంకొకడి పెళ్ళాన్ని వీడు అనుభవిస్తూ.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తమ విశృంఖల సెక్స్ కోరికలు తీర్చుకుంటూ ఆనందించే విదేశీపశుసంస్కృతీ చాపకింద నీరులా ప్రపంచీకరణ ముసుగులో ఈనాడు మన హైందవ సమాజంలోకి వ్రేళ్లానుకుని వచ్చింది. ఇది ముమ్మాటికి ఆటవికం, అనాగరికం. బెంగళూరు, చెన్నై. హైదరాబాద్ లో బడాబాబులు ఉండే కొన్నిచోట్ల ముంబై. కలకత్తా లాంటి ఇలాంటి ప్రాంతాల్లో భర్తలను భార్యలను మార్చుకునే వీకెండ్ గెట్ టూ గెదర్ నైట్, Wife Swaping లాంటి పబ్బులు వెలిశాయి. వీటిల్లో ప్రవేశం.. మగవాడు విధిగా %% షర్టు,ష్యూస్ ధరించాలి'ట,స్త్రీలు బ్రా లేకుండా బనియన్లు ధరించి శృంగారం ఉట్టిపడేలాగా మిడ్డీలు చెడ్డీలు ధరిస్తేనే అటువంటి పబ్బులలోకి రావడానికి అనుమతిస్తారు'ట. ఎంట్రీ ఫీజు 5వేలకు తక్కువ ఉండదు'ట. Wife Swaping పబ్బుల్లో వీరు ప్రయాణించి వచ్చిన వెహికిల్ కార్ తాళంచెవిలు పబ్బులో ఉండే ఒక బుట్టలో వేయాలి'ట. అలా వచ్చిన వాళ్లంతా తమ కారు తాళాలను బుట్టలో వేయాలి కొద్దిసేపటి తర్వాత లాటరీ తీస్తారు, లేదా లైట్స్ Off చేసి,ఎవరి చేతికి అవతలి వాడి ఏ తాళంచెవి దొరికితే,వాడి పెళ్ళాన్ని వీడు,వీడి పెళ్ళాన్ని వాడు, లేదా లాటరీలో ఒకడి పెళ్ళాన్ని మరొకడు స్వాధీనం చేసుకుంటాడు. పీకలదాకా తాగినంత మందు రాత్రంతా చిందులు డాన్సులు చేస్తూ..ఆ ఇద్దరూ ఆడ నెమలి...మగ నెమలి మాదిరిగా ఆడి..పాడి అలసి సొలసి బహిరంగంగా తమ కామకోర్కెలు పబ్బులోనే సామూహికంగా తీర్చుకుంటారు. ఇలా చేయడానికి వాళ్లకు సిగ్గు,మానం ఏమీ ఉండవు. అంతా నగ్నంగానే ఉంటాయి. పవిత్రమైన ఈ భారతదేశంలో ఇదేమి దుర్మార్గమైన సంస్కృతి..ఇదెక్కడి ఆటవిక పశునాగరికత...??? కొన్ని ప్రాంతాలలో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న ఒకడి పెళ్ళాంతో మరొకడు అక్రమ సంబంధాలు కలిగి ఉంటున్నారు. భర్త ఉన్నతమైన స్థాయిలో ఉన్న కూడా వాడిని మస్కా కొట్టించి రకరకాల రుచుల కోసం నేడు కొందరు ఆడ మగ వాళ్లందరూ పబ్బులకు అలవాటుపడ్డారు. డైలీ మటన్ చికెన్ చేపలు రొయ్యలు పీతలు తిని బాగా బలిసి కొవ్వు పట్టి. కండబట్టి కామ కోరికలు తీర్చుకోవడంకోసం తనకంటే చిన్నవాళ్ళైన కామాన్ని అణిచివేసే యువకుల కోసం పబ్బులు చుట్టూ తిరుగుతున్నారు.. ఆర్థిక అవసరాల కోసం తనను ఆశ్రయించిన తన స్నేహితురాలిని భర్తకు పరిచయం చేస్తూ.. అది పడకగది దాకా దారి తీసేలాగా భార్యలే భర్తలను తప్పుడు మార్గంలో ప్రయాణం చేస్తూ వాటిని వీడియోలు తీస్తూ మాటలను రికార్డు చేస్తూ. తన వ్యభిచారానికి అడ్డు రాకుండా. భర్త ఇతర స్త్రీలతో లైంగిక సంబంధాలు ఉన్నాడని పదేపదే భర్తను అనరాని మాటలతో వేధించుకు తినడంతో భర్త అనేవాడు కుక్కిన పేను లాగా ఉండాల్సిన పరిస్థితి భార్యలే కల్పిస్తున్నారు. పూర్వకాలంలో కుక్కలు నాకిన తిండి మరొకరు తినేవారు కారు. అర్థమై ఉంటుంది. ఒకడు అనుభవించిన పెళ్ళాన్ని. మరొకడు అనిపించడం. కుక్క నాకిన ఎంగిలి తిండితో సమానం. ఏది ఏమైనప్పటికీ అటువంటి పెళ్ళాలను మొగుళ్లను ఎక్స్చేంజి చేసుకునే పబ్బులపై దాడులు చేసి, అవి మూసివేసేంతవరకు పోరాటాలు చేయాలని సంఘసంస్కర్తలకు మనవి. తల్లి ఒకడితో తండ్రి మరొకదానితో చిత్తకార్తె కుక్కలాగా తిరుగుతూ లైంగిక కోర్కెలు తీర్చుకుంటున్న వారి పిల్లలు. సమాజం దృష్టిలో హీనంగా అవమానంగా తలెత్తుకోలేని వారి పిల్లల చావులేక చస్తూ జీవిస్తున్నారు. ఒరేయ్ మీ మమ్మీ. ఫలాన వాడితో పండుకుంది అంటే. ఎంత అవమానం. ఒరేయ్ మీ డాడీ ఫలానా ఆంటీతో రొమాన్స్ లో మునిగితేలుతున్నాడు అంటే పట్టరాని కోపం వస్తుంది. పిల్లలు తమ తల్లి తండ్రి పెళ్ళాలను భర్తలను మార్చుకునే పబ్బులకు పోవడానికి జీర్ణించుకోలేకపోతున్నారు. ఎటు ఎటు పోతుంది సమాజం.....? ఒక భర్తకు ఒక భార్య అనే సమాజం పోయి.. ఒక భర్తకు అనేక మంది రసిక స్త్రీలైనా భార్యలు ఒక స్త్రీకి చెప్పలేనంత మంది ప్రియులు. అమెజాన్ ఆన్లైన్లో వస్తువులు దొరికినట్లు బజారులో కాల్ బాయ్స్ ఆప్స్ వచ్చేసినాయి. కోరుకున్న యువకుడిని బుక్ చేసుకుని ఆనందిస్తున్నారు. శీలం మానం ప్రాతిపత్రం పబ్బులకు అలవాటైన ఆంటీలకు పాత చింతకాయ పచ్చడి లాగా కనిపిస్తుంది. అందుకే మహా కవులు అంటారు కల్చర్ ఎక్కువైతే ఒకడి పెళ్ళాన్ని. మరొకడు లేపుకెళ్లే సంస్కృతి సమాజానికి దాపరిస్తుందని చాటి చెప్పారు అది నిజం చేస్తున్నారు. నేటి ఆధునికత పోకడలు గలిగిన భార్య భర్తలు. రాసలీలలకు కేరాఫ్ అడ్రస్ అయిన భార్యలను భర్తలను మార్చుకునే పబ్బులు మూసి వేసేంతవరకు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని. అనాదిగాభారత్ లో వస్తున్న వైవాహిక సంస్కృతీ సాంప్రదాయాలను వీలైనంత కాపాడాలని సంసారపక్షం కలిగిన మహిళ లోకాన్ని సమాజహితవు కోరే సాంఘికసంస్కర్తలను మనఃస్ఫూర్తిగా చేతులెత్తి కోరడమైనది. ఈ విషయం గురుంచి ఎక్కువగా చర్చలు జరిపి ఆలోచించి నిరోధించ వలసినదిగా ప్రార్థిస్తూ....

# ఇంజనీర్స్ డే సందర్భంగా ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

**● యువజన సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ.**

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిఆర్ఎస్ యువ నాయకులు మాదిరి పృథ్వీరాజ్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంజినీర్ల డే సందర్భంగా భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి గణనివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కోఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్. ఇంజినీర్ల డే సందర్భంగా, యువజన సేవ సమితి ఆధ్వర్యంలో భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ నాయకులు మరియు ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశ అభివృద్ధిలో, ముఖ్యంగా సాగునీటి మరియు తాగు నీటి ప్రాజెక్టుల ద్వారా నవభారత నిర్మాణానికి చేసిన అసామాన్య సేవలు మరువలేనివని గుర్తుచేశారు. ఇంజినీర్ల దినోత్సవం ఈ మహానుభావుడి సేవలను స్మరించడమే కాక, యువతలో సాంకేతిక విజ్ఞానాన్ని ప్రేరేపించడంలో కీలకమైన దినంగా నిలబడతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్, రుద్రారం శంకర్, యువజన సేవ సమితి అధ్యక్షులు బొడ్డుగారి విజయ్, వంగరి అశోక్, రఘు, షణ్ముక్, సతీష్, విజయ్ గౌడ్, సత్యనారాయణ, సంతోష్, అనిల్, వెంకటేష్ గౌడ్, నిరంజన్, అజ్మత్, అఫ్జల్, ఎండిఆర్ యువసేన సభ్యులు, యువజన సేవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

# చేపట్టితే ఉపేక్షించేది లేదు

● మునిసిపల్ కమిషనర్ సుష్మ









**పరకాల, సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురపాలక సంఘం పరకాల యందు ఇండ్ల నిర్మాణాలు జరిపే యజమానులు తప్పనిసరి కార్యాలయం అనుమతి పొంది నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు జరుపుకోవాలని లేనియెడల కార్యాలయ నోటీసులు అందించి, నిబంధనలకు విరుద్ధంగా జరిపే నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు తెలిసిన సమాచారం మేరకు పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో, ఆదర్శనగర్ యందు కాలువను ఆక్రమించుకొని నిర్మించిన నిర్మాణాలను తొలగించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని జరుగుతున్న ఇండ్ల నిర్మాణాల పూర్తి సమాచారం సేకరించాం. వీటిలో అక్రమ నిర్మాణాలు ఉన్నట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. పరకాల పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలంటీర్ల నియామకం

● త్వరలో మధ్యాహ్న భోజనం.

● ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్.



**పెద్దపల్లి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వివిధ రకాల అనారోగ్యంతో వచ్చే బాధితులకు సేవలందించేందుకు పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం (4) నలుగురు వాలంటీర్లను నియమించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వచ్చే బాధితుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వివిధ రకాల సేవలందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, ట్రస్ట్ కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ సహకారంతో నలుగురు వాలంటీర్లను నియమించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అనుమతి కోరగా వెంటనే స్పందించి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ట్రస్టు ద్వారా సేవలందించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాలంటీర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటిగంట వరకు సేవలందించనునట్లు తెలిపారు. అలాగే త్వరలోనే రోగులకు టోకెన్ పద్ధతిలో 50 మందికి సరిపడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే బాధితులకు సేవలందించేందుకు ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత నెలలో 210, ఈ నెలలో ఇప్పటికి 129 డెలివరీలు చేశామని తెలిపారు. త్వరలో సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, యంత్రాలను అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ట్రస్ట్ ద్వారా సేవలందించడంతో హాస్పిటల్ కు వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు చేయడానికి వైద్య బృందం 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్, మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్, కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లలో అసంతృప్తి: పట్టణ అధ్యక్ష పదవిపై వివాదం...



**కరీంనగర్,సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్‌లో గత పదేళ్లుగా అంకితభావంతో పనిచేస్తున్న మహిళా నాయకురాళ్లకు అన్యాయం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, టౌన్ అధ్యక్ష పదవిని ఇటీవల పార్టీలో చేరిన వారికి కేటాయించడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. గతంలో ధర్నాలు, పాదయాత్రలు, గడపగడపకు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న తమను కాదని, కొత్తగా వచ్చిన వారికి పదవి ఇవ్వడం ఎంతవరకు న్యాయమని మహిళా కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాక, ఒకే నెలలో జిల్లా అధ్యక్షురాలు, టౌన్ అధ్యక్షురాలు పదవులను ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాల మహిళా కార్యకర్తలు పార్టీ కోసం చేసిన సేవలను విస్మరించి, రెడ్డి వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడంపై వారు అసంతృప్తిగా ఉన్నారు. పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. తమ కృషిని గుర్తించి, సరైన న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువజన వికాస సమితి ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

● ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో గలయువజన వికాస సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి వేడుకలలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ టెక్నాలజీ అంతగా లేని రోజులలోనే ఇంజనీరుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారత దేశానికి అందించిన సేవలు ఎంతో గొప్పవని అన్నారు. మైసూరులో గల కృష్ణరాజ ఆనకట్టకు ఆయన చీఫ్ ఇంజనీరుగా పనిచేశారు, హైదరాబాదు మూసి నది వరదల నుండి రక్షించడానికి ఆయనే పథకాలను రూపొందించారని అన్నారు. ఆయన ఇంజనీరుగా భారతదేశానికి చేసిన సేవకుగాను అప్పటి భారత ప్రభుత్వం భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న బిరుదుతో సత్కరించిందనని అన్నారు. ఆయన జయంతిని భారత దేశ నిజనీరుల దినోత్సవంగా జరుపుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో SCRPS శంకర్,రఘు,JAC అశోక్,పృధ్వీరాజ్,విజయ్ కుమార్, విజయ్ షణ్ముఖ,సత్యనారాయణ, నిరంజన్,శేఖర్, అనిల్,సతీష్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీల పంపిణీ

**వీణవంక సెప్టెంబర్ 15, పిసిడబ్ల్యూ న్యూస్:** అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన, ఎల్సీఐఎఫ్ కోఆర్డినేటర్ మానువాడ శంకర్ సౌజన్యంతో పోతిరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ హ్యాండ్ డిక్షనరీలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నివేదిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, శశిధర్, జ్యోతి, శ్రీనివాస్, నాత రాజేష్తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు ఉచితంగా పండ్లను కూడా పంపిణీ చేశారు.





# ఉరవకొండలో జ్యోతి అక్రమ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎఫ్‌డీఎస్ డిమాండ్**

**- కాసుల కోసం ఎం ఈ ఓ ఈశ్వరప్ప కక్కుర్తి**

**ఎంఈఓ, డీఈఓ దొందూ, దొందే:**



**ఉరవకొండ సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** అనంతపురం జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దు ఒక ఫిర్యాదు అందజేశారు. ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న జ్యోతి పాఠశాలకు అనుమతులు మంజూరు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మండల విద్యాధికారి ఈశ్వరప్పపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. **అక్రమ పాఠశాల కార్యకలాపాలు**

సిద్దు మాట్లాడుతూ, జ్యోతి పాఠశాల రేకుల షెడ్డులో ఎలాంటి భద్రతా ప్రమాణాలు లేకుండా నడుస్తోందని తీవ్రంగా ఆరోపించారు. గతంలో గాలివానకు పాఠశాల పైకప్పు రేకులు లేచిపోయినప్పటికీ, అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థుల నుంచి 'అబాకస్ కోర్సు' పేరుతో వేల రూపాయల అదనపు రుసుములు వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అక్రమాల గురించి ఫిర్యాదు చేసినా ఎంఈఓ ఈశ్వరప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. **అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం**

"ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుస్తున్నా, ఎంఈఓ ఈశ్వరప్ప డబ్బులకు ఆశపడి చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. మేము అనేకసార్లు ఫిర్యాదులు చేసినా, మా వినతిపత్రాలను చెత్తబుట్టలో వేస్తున్నారు," అని సిద్దు తీవ్రంగా మండిపడ్డారు. ఈ అక్రమ కార్యకలాపాలకు అనుమతులు ఇచ్చిన ఉన్నతాధికారులపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని, జ్యోతి పాఠశాలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని ఏఐఎఫ్‌డీఎస్ తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ఫిర్యాదుపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలి

**జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్**



**సింహాద్రిపురం సెప్టెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ సూపర్ వైజర్ లకు సిజనల్ వ్యాదుల గురించి అవగాహనా మరియు రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు మీకు కేటాయించున గృహలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని,ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే వెంటనే రక్త పరీక్ష చెయ్యాలి అని అనారోగ్యంతో ఎవ్వరైనా బాధపడుతున్నట్లు అయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే వెళ్లాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారని ప్రజలకు తెలియజేయాలని అలాగే మీ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్ ను ప్రతి వారానికి ఒక సారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలి అని ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని నీరు నిలిచి, దోమలు గ్రుడ్డు పెట్టె అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు నీటి తోట్లు,నీటి డ్రమ్ములు,బానలు నీరు నింపుకొనే ఇతర పాత్రల మీద మూతలు ఉంచాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రజలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని డాక్టర్: ఖాజా మొద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమములో సింహాద్రిపురం వైద్యాధికారి డాక్టర్: కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.